ఆర్వోఎఫ్ఆర్ పట్టాలతో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

పంట రుణాల కోసం రైతుల నిరసన

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : పంట రుణాల కోసం ఇనుగుర్తి మండలం రాములు నాయక్‌తండా వాసులు బానోత్ రామన్న, మంగ్య, సీతారాం, వెంకన్న, రాజు, ఓమ్లా సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇనుగుర్తి మండల పరిధిలో సుమారుగా 200మంది రైతులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ పట్టాలతో గతంలో రైతుబంధు, బీమా, వ్యవసాయ పెట్టుబడులకు బ్యాంకులో రుణాలు తీసుకున్నామన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ పట్టాలపై పంటరుణాలు ఇవ్వడం లేదన్నారు. బ్యాంకుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని, వెంటనే కలెక్టర్ స్పందించి రుణాలు ఇప్పించాలని కోరారు.

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏఈవోలు

డీసీఎస్ సర్వే చేయలేం..

ఏఈవోల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : వ్యవసాయ రంగంలో ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన డీసీఎస్ సర్వే చేయలేమని ఏఈవోలు సోమవారం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌కు టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవోలు మంద శ్రీనివాస్, రాజు, విజేందర్,రాజ్యలక్ష్మి, సైదమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వే విధానాన్ని తీసుకొచ్చిందని, దీంతో సెల్‌ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సర్వే చేయడం ఇబ్బందిగా మారిందన్నారు. రైతుల ఫొటోలతో సహా తీసుకోవడానికి యాప్ విధానం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, ప్రభుత్వం స్పందించి ఈ సర్వేను ఏజెన్సీల ద్వారా చేయించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏఈవోలు పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకుపై శిక్షణ

కేసముద్రం, సెప్టెంబర్ 30: గీత కార్మికులకు సేఫ్టీ మోకుపై శిక్షణ ఇచ్చినట్లు గూడూర్ ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. మండలంలోని కల్వల, అర్పనపల్లి గ్రామా ల్లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కిందపడుతున్నారని, కాటమ య్య సేఫ్టీ మోకు కిందపడ కుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమం లోఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న, గీత కార్మికులు గౌని వెంకన్న, మోడెం వెంకటేశ్వర్లు, బబ్బురి ఉప్పలయ్య, గంధం వెంకన్న, ఓరుగంటి వెంకన్న, సంతోష్‌కుమార్, విజేందర్ పాల్గొన్నారు.

తాటిచెట్టు ఎక్కిన శిక్షణ పొందిన గీత కార్మికుడు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
I, **BURU LAXMI** (New Name), Previously called **NARAGONI SWARNALATHA** (Old Name), and R/o H.No. 55-3-192/1/E, Sai Nagar Colony, Bheemaram Vill, Hasanparthy Mdl, Hanumakonda Dist - 506015, T.S., India and solemnly declare

CHANGE OF NAME
★I, **AMENA PARVEEN** W/o **INKESHAF AHMED**, R/o. H.No. 4-8-18, Opp. Police Station, Hanamkonda, Warangal - 506001, Telangana. Have changed my name to **AMEENA PARVEEN** and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మర్రికుంటతండా సమీపంలో కెనాల్‌కు గండి

పంటపొలాల నుంచి వృథాగా పోతున్న నీళ్లు

ఎస్సారెస్పీ కెనాల్‌కు గండి

వృథాగా పోతున్న నీరు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 30 : మండలంలోని మీర్యతండా గ్రామపంచాయతీ పరిధి మర్రికుంట తండా సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్‌కు గండి పడింది. నీళ్లన్నీ పంటపొలాల నుంచి వృథాగా పోతున్నాయి. దీంతో చేతికొచ్చే దశలో పంట పొలాలు దెబ్బతింటున్నాయని, అధికారులు వెంటనే కెనాల్ గండి పూడ్చివేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

డీఎస్సీలో మెరిసిన విద్యా కుసుమాలు

భౌతికశాస్త్రంలో ఇనుగుర్తివాసికి..

ఇనుగుర్తి, సెప్టెంబర్ 30 : ఇనుగుర్తి మండలం చిన్ననాగారానికి చెందిన నిడిగంటి భిక్షం, నాగమ్మ దంపతుల కుమారుడు నిడిగంటి సునీల్ డీఎస్సీ ఫలితాల్లో భౌతిక శాస్త్రం విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించాడు. గత మార్చిలో విడుదలైన గురుకుల ఫలితాల్లో భౌతిక శాస్త్రం, సైన్స్ విభాగంలో ఉద్యోగాలు పొందాడు. ప్రస్తుతం భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడిగా తొర్రూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం డీఎస్సీలో సత్తాచాటడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

ఫిజిక్స్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన సునీల్

సోషల్ స్టడీస్‌లో నరేశ్..

బయ్యారం: డీఎస్సీ ఫలితాల్లో బయ్యారం మండలం కస్తూరినగర్‌కు చెందిన మాలోత్ నరేశ్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ విభాగంలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా సెకండ్ గ్రేడ్ టీచర్ ఎస్టీ జిల్లా కేటగిరిలో కూడా మూడో ర్యాంకు పొందిన నరేశ్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

సోషల్‌లో ర్యాంకు సాధించిన నరేశ్

ఇంగ్లిష్‌లో నవీన్..

నెల్లికుదురు : డీఎస్సీ-2024 ఫలితాల్లో నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన పొడగండ్ల నవీన్‌కు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం ఆయన జనగామ సోషల్ వెల్ఫేర్‌లో టీజీటీ(ఇంగ్లిష్)గా విధులు నిర్వర్తిస్తున్నాడు. డీఎస్సీ ఫలితాల్లో నవీన్ 74.50 మార్కులతో ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో జిల్లా టాపర్‌గా నిలిచారు. కాగా మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన చిలుముల ప్రవీణ్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీలో 67.73 మార్కులతో 6వ ర్యాంకు, అదే గ్రామానికి చెందిన గొడుగు అరుంధతి 7వ ర్యాంకును సాధించింది. ఆలేరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సైదులు పాష కూతురు మహ్మద్ రిజ్వాన్‌ఫర్విన్ ఎస్జీటీ ఉద్యోగం సాధించింది.

ఇంగ్లిష్‌లో ఫస్ట్‌ర్యాంకు పొందిన నవీన్

తొర్రూరువాసికి 3వ ర్యాంకు

తొర్రూరు : డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన దొంతోజు గీత స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు, భాషా పండిత్ విభాగంలో జిల్లా స్థాయి 4వ ర్యాంకు సాధించింది. గతంలో కస్తూర్బా నియామకాల్లో జిల్లా మొదటి ర్యాంకు పొందింది. ప్రస్తుతం ఆమె మహబూబాబాద్‌లోని బాలికల గురుకులంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నది. ప్రస్తుతం డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు పొందిన ఆమె నాలుగు ఉద్యోగాలు సాధించింది.

ర్యాంకు సాధించిన గీత

వెల్ఫేర్ బోర్డు సాధన కోసం ఐక్యంగా పోరాడాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్

బయ్యారం, సెప్టెంబర్ 30 : ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమం కోసం పాలకులు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసేదాకా ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వేజేళ్ల సైదులురావు భవనంలో నిర్వహించిన బయ్యారం, కారుకొండ హమాలీ శాఖల మహాసభల్లో ఆయన మాట్లాడుతూ... నిత్యావసర వస్తువుల ఎగుమతి, దిగుమతిలో కీలకపాత్ర పోషిం చే హమాలీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు రూ.10వేల పింఛన్, ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10లక్షలు, సహజ మరణం చెందిన వారికి రూ.5లక్షల అందించాలన్నారు. ఇండ్లు లేని వారికి ఇంటి స్థలంతోపాటు నిర్మాణానికి రూ.15లక్షలు ఇవ్వాలని కోరారు. అనంతరం బయ్యారం శాఖ కార్యదర్శిగా పతంగి పురుషోత్తం, కారుకొండ శాఖ కార్యదర్శిగా బానోత్‌త్ శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభల్లో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, మోహన్, బాబులాల్, హనుమంతు, పెంటయ్య, రామిరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపేందర్

పాఠశాలలో మద్యం బాటిళ్లు

డోర్నకల్, సెప్టెంబర్ 30 : మండలంలోని కన్నెగుండ్ల జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మద్యం, సిగరెట్లు తాగి ఖాళీ బాటిళ్లను తరగతి గదుల ముందు వదిలివెళ్లారు. కొన్ని బాటిళ్లు పగలగొట్టి తరగతి గదుల్లో వేశారు. గోడలపై అసభ్యకరమైన రాతలు రాశారు. ఇలాంటి వెకలి చేష్టలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కన్నెగుండ్ల జడ్పీహెచ్ఎస్‌లో మద్యం బాటిళ్లు

ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి

తొర్రూరు, సెప్టెంబర్ 30: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి కపూర్యతండా వాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం కపూర్యతండా సీపీఎం శాఖ ప్రథమ మహాసభ ధరావత్ రవి, వెంకన్న అధ్యతక్షన నిర్వహించారు. సీపీఎం జెండాను సీనియర్ సభ్యురాలు ధరావత్ భద్రమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కపూర్యతండాకు రోడ్డు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ 9 నెలలు దాటుతున్నా నేటికి మంజూరు చేయలేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధరావత్ యాకన్న, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు సారయ్య, బాలు, బిచ్చ, స్వామి, సీతమ్మ, యాకమ్మ, కౌసల్య, కవిత, ప్రవీణ్, రవి, శ్రీను, సమ్మక్క పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్

ప్రజావాణికి 131 వినతులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 14, ఎస్టీ వెల్ఫేర్‌కు 10, తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించి 11, ఆర్డీవోలకు సంబంధించి 5, ఎస్పీ కార్పొరేషన్‌కు 11, వైద్యారోగ్యంలో 5, ఇతర విభాగాల్లో కలిసి మొత్తం 131 వినతులు వచ్చాయని, వాటిని సంబంధిత విభాగాలకు పంపినట్లు తెలిపారు. అనంతరం మండలాల వారీగా విద్య, వైద్యం, గ్రామాల్లో శానిటేషన్‌పై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదవాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల శివారులోని శనిగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సహకారంతో ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్ వరకు ఏటా రూ.12వేలు వస్తాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దాశరథి శ్రీధర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, వెంకన్న, సువర్ణ, బాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ బుక్స్‌ను అందజేస్తున్న స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు

తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్ : కురవి మండల తహసీల్దార్ సునీల్‌పై గిరిజన రైతు తేజావత్ రాందాస్ సోమవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ.. కురవి మండలంలోని 131 సర్వే నంబరులో భూమిలో 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని, కొందరు తప్పు డు హద్దులు సృష్టించి కబ్జా చేస్తే, తహసీల్దార్ వారికి మద్దతుగా ఉండి, తనకు అన్యాయం చేశాడని అన్నారు. భూమి విషయం కోర్టులో ఉన్నా తహసీల్దార్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండల శివారులో సోమవారం రాత్రి జరిగింది. చిన్నగూడూరు మండల జయ్యారానికి చెందిన ఎల్లి నరేశ్ మానుకోటలో పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. శనిగపురం వద్ద బైక్ అదుపు తప్పి టిప్పర్‌ను ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు చికిత్స కోసం ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

డోర్నకల్, సెప్టెంబర్ 30 : ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చాప్లతండా పరిధిలోని ధరావత్ తండాలో సోమవారం జరిగింది. ఏఎస్సై అబ్దుల్ మసీద్ కథనం ప్రకారం.. ధరావత్ తండాకు చెందిన రైతు ధరావత్ రవి (53)కి 2 ఎకరాల భూమి ఉన్నది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాగుడుకు బానిసై, తీవ్ర మనస్తాపంతో ఈ నెల 29న వ్యవసాయ క్షేత్రం వద్ద పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. రవికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కొడకు సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

నేడు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

మహబూబాబాద్ రూరల్ : డీఎస్సీ అభ్యర్థులకు నేడు పట్టణంలోని ఫాతిమా హైస్కూల్‌లో సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీల వారీగా 381 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని, ఎస్జీటీ, తెలుగు, హిందీ, పీఈటీ, స్కూల్‌అసిస్టెంట్‌కు సంబంధించిన వారు వెరిఫికేషన్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

పెద్దవంగర, సెప్టెంబర్ 30: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఏపీఎం రమణాచారి, పశు వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల సమైఖ్య కార్యాలయంలో పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకంపై మహిళలకు అవగాహన కల్పించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులు అన్ని విధాలా అభివృద్ధి సాధించేలా పథకాలను ప్రవేశపెడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు పద్మ, సుజాత, సుధాకర్, సీఏలు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం రమణాచారి


డోర్నకల్ కేజీబీవీలో..

చిన్నగూడూరులో ని పాఠశాలలో

కేసముద్రం డిగ్రీ కళాశాలలో..

తొర్రూరులో బతుకమ్మ వేడుకల్లో ..

దంతాలపల్లి ఏకశిల స్కూల్‌లో..

బతుకమ్మ సంబురాలు

ముందస్తు బతుకమ్మ సంబురాలు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధి రాజు తండా కేజీబీవీలో, కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో , ఏబీవీపీ తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో , దంతాలపల్లి మండలంలోని ఏకశిల అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో, చిన్నగూడూరు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

పేదల సమస్యలపై పోరాటం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 :పేదల సమస్యలపై సీపీఎం పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని కార్యవర్గ సభ్యుడు సూర్ణపు సోమయ్య అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రాజ మౌళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

హెచ్‌సీఏ క్రికెట్ పోలీలకు శశిధర్

మహబూబాబాద్ రూరల్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ -19 క్రికెట్ పోటీల టోర్నమెంట్‌కు తొర్రూరు మండలం అమ్మాపురానికి చెందిన క్రికెటర్ కిన్నెర శశిధర్ ఎంపికయ్యారని జిల్లా క్రికెట్ అసోసియేషన్ బాధ్యుడు బీ అజయ్ సారధి పేర్కొన్నారు. శశిధర్‌కు మార్షల్ శ్రీనివాస్, ప్రవీణ్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

సిమెంట్ ఎగుమతి, దిగుమతి రేట్ల పెరుగుదల

మహబూబాబాద్ రూరల్: ఏసీసీ కంపెనీకి సంబంధించిన సిమెంట్ ఎగుమతి, దిగుమతి రేట్లను పెంచినట్లు ఏఐటీయూసీ నాయకుడు నవీన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. లారీట్రాన్స్‌పోర్ట్ వర్కర్ల ఆధ్వర్యంలో ఏసీసీ, కాంక్రీట్ సిమెంట్‌కు ఎగుమతి, దిగుమతి చార్జిలను బస్తాకు రూ.4.40గా రెండేళ్ల కాలానికి రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు.

భద్రతపై మహిళలకు అవగాహన

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పులిపాటి ఓకేషనల్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునంద సైబర్ నేరాలు, హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

8న జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : పట్టణ కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ పేర్కొన్నారు. గ్రూమింగ్ ఎక్సలెన్స్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ మేళాలో 40కిపైగా కంపెనీలు పాల్గొంటాయని, ఇంటర్ డిగ్రీ, డిప్లొమా, బీటెక్ విద్యార్హతలున్న రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సహాయం

కేసముద్రం, సెప్టెంబర్ 30 : మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గణపారపు ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన చిన్ననాటి స్నేహితులు 50కిలోల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దయ్యాల యాకన్న, సామల చంద్రశేఖర్, చిలుకూరి రాజు, కొంతం అశోక్, మరాటి ప్రవీణ్, పెద్దారపు అశోక్, చంద్రం పాల్గొన్నారు.

క్రమశిక్షణను అలవర్చుకోవాలి

కేసముద్రం, సెప్టెంబర్30 : విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి ప్రభుత్వ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశంలోని సారాంశాన్ని గ్రహించి పట్టు సాధించాలన్నారు. అనంతరం నూతనంగా మండల విద్యాధికారిగా నియామకమైన యాదగిరిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోట కనకయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గోపి, కృష్ణ, జావెద్, భార్గవి, వీరస్వామి, నసీరుద్దీన్ పాల్గొన్నారు.

ఎన్ఏసీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

డోర్నకల్, సెప్టెంబర్ 30 : అమ్మపాలెంలోని రైతు వేదికలో సోమవారం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన వారికి ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీవో మీర్జా మున్వర్‌బేగ్ మాట్లాడుతూ.. లేబర్ కార్డు కలిగిన వారికి మేస్త్రీ పనులు, పైపులైన్, ఎలక్ట్రికల్ పనుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 26 నుంచి 15 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు కరుణాకర్, దేవేందర్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభకు విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : హైదరాబాద్ ఉస్మానియా ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవాల సభకు మానుకోట జిల్లా నుంచి ప్రస్తుత, పూర్వ పీడీఎస్‌యూ విద్యార్థులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, కొత్తపల్లి రవి, పైండ్ల యాకయ్య, కల్యాణ్, గౌతమ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : ఎస్సీఈఆర్టీ హైదరాబాద్ ఆదేశాల మేరకు సోమవారం మండల శివారు అనంతారం ఆదర్శ పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ.. నీటి సమస్యలు, కృత్రిమ మేధ, సైన్స్ అండ్ టెక్నాలజీపై సందేశాత్మక నాటికలు విద్యార్థులు ప్రదర్శించినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ పోటీలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

శంకర్ నిబద్ధత గల ఉపాధ్యాయుడు

మహబూబాబాద్ రూరల్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొడ్డుపల్లి శంకర్ నిబద్ధత గల ఉపాధ్యాయుడు అని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. సోమవారం మండలం